


# కొమరోలు లో బీభత్సం సృష్టించిన పెనుగాలులు, ఉరుములు మెరుపులు

గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదున్నర వరకు ఉధృతంగా వీచిన పెనుగాలులు.
పెనుగాలు ధాటికి విరిగిపడ్డ చెట్ల కొమ్మలు, లేచిపోయిన షెడ్ల రేకులు.
భయాందోళన కలిగించిన భారీ ఉరుములు మెరుపులు.
కొద్దిపాటి కురిసిన వర్షానికి చల్లబడ్డ వాతావరణం.
చెట్ల కొమ్మలు విరిగిపడడం ఇన్సులేటర్లు పగిలిపోవడం తదితర కారణాలతో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా.
పునరుద్ధరణకు కృషి చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది.



**కొమరోలు పెన్ పవర్ మే 1**

కొమరోలు మండలంలో గురువారం సాయంత్రం ఉధృతంగా వీచిన పెనుగాలులు ,ఉరుములు మెరుపులు బీభత్సాన్ని సృష్టించాయి. పెనుగాలుల దాటికి చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. షెడ్లకు, వ్యాపార సంస్థల ముందు ఏర్పాటుచేసిన రేకులు గాలికి ఎగిరిపోయాయి. కొమరోలు లోని ఆర్సిఎం చర్చి సమీపంలో గల చెట్టుకొమ్మలు పెను గాలుల దాటికి విరిగి విద్యుత్ లైన్ పై పడ్డాయి. అలాగే తాటిచెర్ల మోటు ,దద్దవాడ, నల్లగుంట్ల ,సూరవారిపల్లె ,రెడ్డి చర్ల, అల్లినగరం ,చింతలపల్లి తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో కూడా చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్ ల పై పడటం తో పాటు పలుచోట్ల విద్యుత్ లైన్ లకు అమర్చిన ఇన్సులేటర్లు పగిలిపోయాయని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు .ఉధృతంగా పెనుగాలులు వీచడం ప్రారంభించిన వెంటనే ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీనితో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్ల పై పడినప్పటికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. వీచిన పెనుగాలుల ధాటికి సంభవించిన నష్టం వివరాలు ఇంకా పూర్తిగా అందలేదని ,అయితే విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చి ఆ దిశగా పనులు చేపట్టి కృషి చేస్తున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఆకాశం పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు మెరుపులతో నిండి పోవడంతో ప్రజలు పిడుగులను తలుచుకుంటూ తీవ్ర భయాందోళన గురయ్యారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదున్నర గంటల వరకు ఉరుములు మెరుపులు పెనుగాలులు విచాయి .ఆ సందర్భంగా కొద్దిపాటి వర్షం కూడా కురిసింది దీనితో చల్లని గాలులు వీచాయి. గురువారం సాయంత్రం నాలుగున్నర సమయంలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా మళ్ళీ ఎప్పుడు వస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తూ కాలం గడిపారు. ఉధృతంగా వీచిన పెనుగాలులకు ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లి ఉంటుందని భావిస్తున్నారు.

పెన్ పవర్
ప్రకాశం

## సామాజిక పెన్షన్లు పంపిణీలో

# 95% లక్ష్యసాధన

గురువారం ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన గ్రామ సచివాలయాల సిబ్బంది.
పలు గ్రామాలలో పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించిన ఎంపీడీవో మస్తాన్ వలి.







**కొమరోలు పెన్ పవర్ మే1**

కొమరోలు మండలంలో గురువారం ఉదయం ప్రారంభమైన సామాజిక పెన్షన్ల కార్యక్రమం సజావుగా సాగి సాయంత్రానికి 95 శాతం లక్ష్యసాధనకు చేరువైంది. కొమరోలు మండలంలోని 5,514మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, మంచాలకు పరిమితమై ఉన్న దీర్ఘకాలిక రోగులకు మే నెల కు సంబంధించిన పెన్షన్లు పంపిణీ చేసేందుకు కొమరోలు మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 2కోట్ల 47 లక్షల 24 వేల రూపాయలను విడుదల చేసింది. ఆ మేరకు గ్రామ సచివాలయాల సిబ్బంది బుధవారం బ్యాంకుల ద్వారా నగదును డ్రా చేసుకుని గురువారం ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్వలి కొమరోలు మండలంలోని పొట్టి పల్లి, అక్కపల్లి, ఎడమ కళ్ళు, తదితర గ్రామాలలో పర్యటించి సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల సిబ్బందికి, లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అయితే ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉన్నందువల్ల సచివాలయాల సిబ్బంది పెన్షన్లు పంపిణీ ఇంటింటికి వెళ్లేందుకు కొంత ఇబ్బంది పడ్డారు. అయితే సర్వర్లు మొరాయించకుండా సహకరించడంతో కొంత ఊరట చెందారు. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 85% పెన్షన్లు పంపిణీ జరిగిందని, సాయంత్రం 5 గంటలకు 95% లక్ష్యసాధన జరిగిందని ఎంపీడీవో మస్తాన్వలి తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

**- జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి. కష్ణబాబు**
**- కొత్తకోట గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**
**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 01**

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలుసుకుని వాటి ప్రయోజనాలను పొందడంపై అవగాహన కలిగి ఉండాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి. కష్ణబాబు చెప్పారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయన నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. లబ్దిదారులకు ఆయన స్వయంగా నగదు అందజేసి వారి కుటుంబ స్థితిగతులను, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, పొందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందడంపై ప్రజలు అవగాహన కలిగి వుండాలన్నారు. ఆరోగ్యము, విద్య, స్వయం సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్, బిపి, షుగర్ తదితర రోగాలను గుర్తించేందుకు ఎన్ సి డి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పొందుతున్న వారు ఆ డబ్బులను వైద్య ఖర్చులకు కాకుండా జీవన అవసరాలకు ఉపయోగించు కోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే వైద్యం ఉచితంగా అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను, సంచార వైద్య వాహన (104), అంగన్ వాడి సేవలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎన్ఎం, ఆశా, సి హెచ్ సి సిబ్బంది ద్వారా అందుతున్న సేవలపై ఈ సందర్భంగా ఆయన ఆరాతీసారు. జిల్లాలో పశుపోషణ, ఆక్వా కల్చర్, గనులు, తదితర రంగాలలో అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఎలా అభివృద్ధి పొందాలనే విషయం మీద కార్యాచరణ రూపొందించి తద్వారా ఆర్థికంగా ప్రజలు ఎదిగేలా చూడడం జరుగుతుందన్నారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో బంగారు బాల్యం, పోషణ్ పక్వాడా, పీ-4 కార్యక్రమం, లక్ పతి, దీది పథకాలు అమలు చేస్తున్న తీరును















వివరించారు. శాసన సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి మెయిన్ తారు రోడ్డు వేయించానని, స్థానికులు కోరుకున్నట్లుగా తాగునీటి సరఫరాకు అవసరమైన ఫిల్టర్ బెడ్స్ ఏర్పాట్ల పై దృష్టి సారిస్తామని, కొత్తకోట వాగుపై బ్రిడ్జి నిర్మాణము, గ్రామానికి బస్సు సౌకర్యము, స్థానిక చెరువులో తామరాకు పూడికతీత పనులు చేపడతామని చెప్పారు. అనంతరం గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్ ను తదుపరి గుండ్లకమ్మ రిజర్వాయర్ ను పరిశీలించి స్థానిక మత్స్య కారులతో సమావేశమయ్యారు. స్థానికేతరులు ఇక్కడ చేపలు పట్టకుండా చూడాలని, తాము చేపలు విక్రయించుకునేందుకు ఒక షెడ్డులాంటి నిర్మాణం కావాలని మత్స్యకారులు కోరగా.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు కృష్ణబాబు చెప్పారు. చివరిగా మద్దిపాడు పిహెచ్సీ ని వీరు తనిఖీ చేసారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్, ల్యాబ్, ఫార్మసి, తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న సేవలపై కృష్ణ బాబు ఆరా తీసారు. ఆయా కార్యక్రమాలలో వారి వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిఆర్డీఏ పిడి నారాయణ, జడ్పీ సిఇఓ చిరంజీవి, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి సి.హెచ్ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ బాల శంకర రావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**దొనకొండ మే 1 పెన్ పవర్**

మండల కేంద్రంలో రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. చలివేంద్రంను ఎస్సై టీ త్యాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్ ఎస్ జి . విజయకుమార్, రైల్వే. ఏ ఎస్ ఐ ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ ఆదిమూలపు. ప్రభు దాసు, ఎండి.సుధాకర్ జి జాకబ్ , కె.ఐజక్ దయాన్ జి విజయ్ కుమార్ కె మోహన్, ఈ.రవికుమార్ ఎండ్లూరి మోజెస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా ఉంటాం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి





**పొదిలి, పెన్ పవర్, మే1**

మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీ కి చెందిన అనాధ పిల్లల కు అండగా ఉంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు పిల్లల తండ్రి రెండేళ్ల క్రితం మరణించారు అలాగే బుధవారం నాడు పిల్లల తల్లి కొండ్రు మౌనిక ఆకస్మికంగా మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా మిగిలారు ఈ విషయం తెలుసుకున్న మంత్రి బాల వీరాంజనేయ స్వామి అనాధలుగా మిగిలిన పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించి, వారు చదువుకొని ప్రయోజకులుగా మారేందుకు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చారు.

## ఫ్రీడమ్ ఫైటర్ల గురించి విద్యార్థులకు శిక్షణ

### గ్రంథపాలకులు పీవీ సుబ్బారెడ్డి

**బేస్తవారిపేట, పెన్ పవర్ మే1**

శాఖా గ్రంథాలయం బేస్తవారిపేటలోనాలుగో రోజు వేసవి శిక్షణ తరగతులకు విద్యార్థిని విద్యార్థులు 25 మంది పాల్గొనడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులకు ఫ్రీడమ్ ఫైటర్ మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురించి విద్యార్థుల నుండి అడిగి తెలుసుకోవడం జరిగినది వారికి తెలియని విషయాలు ఈ ఫ్రీడం రైటర్స్ ముగ్గురు గురించి తెలియని విషయాలు ఉపాధ్యాయులు వివరించి చెప్పడం జరిగినది. తదుపరి గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులతో పుస్తక పఠనం చేపించడం జరిగినది. పుస్తకాలు చదివించడం కథలు చెప్పడం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఇంగ్లీష్ గ్రామర్ బోధించారు. ఈ కార్యక్రమమునకు ఉపాధ్యాయుడు పివి గురుస్వామి పాల్గొని బోధించడం జరిగినది ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు 25 మంది పాల్గొనడం జరిగినది వారి తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో కొందరు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు పి వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈరోజు విద్యార్థిని విద్యార్థులు 5 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగినది.



# కార్మికుల, కర్షకుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిఐటియు జిల్లా నాయకులు వి బాలకోటయ్య -కేంద్రం మత విద్వేషాలతో ఐక్యతను దెబ్బ తీస్తుంది.

**గిద్దలూరు పెన్ పవర్ మే1**

నాడు కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని దినాలు సాధించుకుంటే నేడు పాలకులు చట్టాలు మార్చుతూ పని గంటల పెంపుకు నాంది పలుకుతున్నారని మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని సిఐటియు జిల్లా నాయకులు వి బాలకోటయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గురువారం 139వ మేడే సందర్భంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు టి ఆవులయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు వి బాలకోటయ్య మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక కార్మికుల , ప్రజల హక్కులను హరించివేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టుగా కుదింపు చేసి కార్మికులను పెట్టుబడుదారులకు కార్పొరేటర్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను వేగవంతం చేసిందని, వారానికి 90గంటల పని దినాలు ఉండాలని కార్పొరేట్ కంపెనీ లు చెప్పితే దానికి అనుకూలకంగా కేంద్రంలో ప్రధాని మోడీ వత్తాసు పలుకుతున్నరన్నారు. దేశంలో బీజేపీ మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను సృష్టిస్తూ కార్మిక, కర్షకులు, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతిస్తుందని ఆరోపించారు. సిఐటియు నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్టంలో అనేక మంది కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కింద వెట్టి చాకిరీ చేస్తున్న వారికీ ప్రభుత్వాలు




కనీస వేతనాలు ఇవ్వడం లేదని. ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. ఏళ్ల తరబడి చాలీ చాలని జీతాలతో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, ఆశా వర్కర్లు, ఆర్పీలు, మధ్యాహ్న భోజనం, మునిసిపల్ కార్మికులు, స్కూల్ శానిటైజర్ వర్కర్స్, స్వచ్ఛభారత్, ముఠా, భవన నిర్మాణ, ఆటో కార్మికులు బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ప్రజా సమస్యలను గాలికొదిలేశారాని అన్నారు. ఒక వైపు పెట్రోల్, డిజల్, వంట గ్యాస్ ధరలు నిత్యావసర ధరలను పెంచారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక,కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక రాజ్య స్థాపనకై మే డే స్ఫూర్తితో ఐక్యంగా



కదిలి పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ జై చంద్రారెడ్డి వి వెంకటేశ్వర్లు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ మున్నా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి ఇశ్రాంతమ్మ రాజమణి స్వచ్ఛభారత్ కార్మిక సంఘం జి ఆనందరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మెప్మా ఆర్పి యూనియన్ నాయకురాలు డి రుతమ్మ ఎస్కే ఫాతిమా ఎం మురళి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి బాల గురవయ్య ఎస్కే హుస్సేన్ వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన బీచ్ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. కూటమి 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ప్రతి నెలా రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ. 2,717 కోట్లు, ప్రకాశం జిల్లాలో రూ. 2 లక్షల 83 వేల మందికి రూ.123 కోట్లు పంపిణీ చేస్తున్నామని, పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.2 వేలను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని పింఛన్ రూ 4 వేలకు పెంచాం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం, మత్స్యకారులకు వేట నిషేధ కాలభృతి రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచాం, ఎస్సి, బీసీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు, ఎస్టీలకు రూ.3.25 లక్షలు ఇవ్వబోతున్నాం, చేపల చెరువుల రైతులకు రూ.1.50 పైసల సబ్సిడీకి విద్యుత్ ఇస్తున్నాం, మత్స్యకారులకు వలలు, డీజిల్ సబ్సిడీకి అందజేశాం అని పేర్కొన్నారు. సోనా బోట్ల వివాదంలో తమిళనాడు ప్రభుత్వం ముందుకు వచ్చి అక్రమంగా ఏపీలోకి ప్రవేశించిన బోట్లపై కేసులు పెడతామని తెలిపిందని ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయమని మంత్రి తెలిపారు. రేపటి నుంచి అమరావతిలో నూతన అధ్యాయం ప్రారంభమవుతుందని, ప్రధాని మోదీ అమరావతిలో వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి డోలా తెలిపారు. తెలుగువారు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్, మే 1**

పొదిలిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చురుగ్గా జరిగింది ఒకటవ తేదీ గురువారం నాడు తెల్లవారుజాము నుండే సంబంధిత సచివాలయాలకు చెందిన సిబ్బంది పెన్షనర్ల ఇండ్ల వద్దకు వెళ్లి, పెన్షన్ల సొమ్మును అందజేశారు అలాగే పెన్షన్లు అందించేందుకు సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పెన్షనర్ల వద్దకు వెళ్లి సొమ్మును అందించేందుకు కృషి చేశారు మొదటి రోజునే చురుగ్గా పెన్షన్ల పంపిణీ చేస్తూ, తెల్లవారేసరికి తమ తమ చేతికి పెన్షన్ల సొమ్ము అందజేసిన సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులకు పెన్షనర్లు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్ ప్రమాదంలో ఒక్కరు మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మే1**

గిద్దలూరులోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ప్రైవేట్ అంబులెన్స్ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన గురువారం జరిగింది. ఘటనలో రాచర్ల మండలం సత్యవోలు గ్రామానికి చెందిన సామెల్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తిని మొదట గిద్దలూరు లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలి




**బెస్తవారిపేట, పెన్ పవర్ మే1**

మే డే సందర్భంగా బేస్తవారిపేటలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో బేస్తవారిపేట సిఐటియు మండల నాయకులు అబ్రహం గురువారం సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు తోట తిరుపతిరావు సిఐటియు మండల కార్యదర్శి ఎస్.కె అన్వర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ కార్మిక వర్గ చరిత్రను 1886 అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల తిరుగుబాటు మలుపు తిప్పింది అని అన్నారు ఆ పోరాట లా ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని చట్టం చేయవలసి వచ్చిందిఎనిమిది 140 సంవత్సరాల తర్వాత దేనికి భిన్నంగా వారానికి 72 గంటలు మరియు 90 గంటలు గంటలు పని చేయాలని పనిచేయాలని ఆదివారం కూడా ఇంట్లో భార్య పిల్లలతో గడపాల్సిన అవసరం లేదని వెటకారం చేస్తున్నారు. మరోవైపు బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న చట్టాలు హక్కులు కార్మికులను యజమాన్య లా దయదాక్షిన్యాలకు వదిలేసి కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను కార్మిక వర్గంపై బలవంతంగా రుద్ద దానికి విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు ఈ లేబర్ కోట్లు అమలు చేస్తే సంఘం పెట్టుకోవటానికి కూడా సమ్మె చేయటానికి వీలు లేకుండా జస్మాప్రయోగించి జైల్లలో పెట్టడానికి అవకాశం ఉంది మరోవైపు అధిక ధరలు నిరుద్యోగం అసమానతలు వ్యవసాయ సంక్షోభం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు సంస్థలకు అమ్మటం ద్వారా నిరుద్యోగం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి పెరిగి దేశం సంక్షోభంలోకి వెళుతుంది అందుకే ఎనిమిది గంటల పని నిలబెట్టుకోవడం లేబర్ కోడ్ అమలు కాకుండా అడ్డుకోవడం నిరుద్యోగం పెరుగుదల ప్రభుత్వ రంగాన్ని కాపాడు కోవటం కోసం మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఇందుకోసం మే 20వ తేదీన జరగబోయే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మొత్తం కార్మిక వర్గానికి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కాసిం పీరా,ఎన్ వి కూలింగ్ ఖాదర్ బాషా, కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మరియు గురునాథం, కాశయ్య, అమృత రాజు, యశ్వంతు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో.

### కత్తుల వానిపల్లి సమీపంలో నీటి కుంట పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో.

### కూలీలకు పలు సూచనలు సలహాలు.

**కొమరోలు పెన్ పవర్ మే 1**

కొమరోలు మండలం కత్తులవానిపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి సందర్శించి పరిశీలించారు .కత్తుల వానిపల్లి గ్రామ సమీపంలో నీటి కుంట పనులు జరుగుతున్నాయి .ఆ పనులను పరిశీలించిన ఎంపీడీవో కూలీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .రోజువారి కూలీ 300 రూపాయలకు మించి పొందేందుకు తీసుకోవలసిన మెలకువలను ఆయన సూచించారు .ఎండ తీవ్రత అధికంగా ఉంటున్నందువల్ల కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి 10 గంటలలోపు ముగించుకొని వెళ్లాలని కోరారు. పనులు జరిగే చోట తాగునీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు సూచించారు. ఆ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.



# మే డే స్ఫూర్తితో సమస్యలపై పోరాడుదాం









**దొనకొండ మే 1 పెన్ పవర్**

మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో, కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య దొనకొండ రైల్వే బస్టాండ్ సెంటర్లో మేడే జెండాను ఎగరవేయడం జరిగింది. మరియు పొదిలి రోడ్డు సీఐటీయూ జెండాను కర్ణ హనుమయ్య ఎగరవేయడం జరిగింది. సివిల్ సప్లై గోడం వద్ద సిఐటియు జెండాను సివిల్ సప్లై కార్మికుల అధ్యక్షుడు పగిడిపోగు ఆదం ఎగరవేయడం జరిగింది. తిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ మే ఒకటి 1886న పాలకవర్గాల ధమలకాండలో చికాగో నగరాన అమెరికా కార్మిక వర్గం రక్తం చిందించింది. ఉరికొయ్యలను సైతం లెక్క చేయక సాధించిన పోరాట ఫలితంగానే 8 గంటల పని ప్రపంచం ఆమోదించవలసి వచ్చింది. ఒకనాడు కరువుతో అల్లాడి లక్షలాదిమంది అమానుషంగా మరణించారు వ్యవసాయ రంగం విప్లవాత్మక మార్పులలో ప్రపంచానికి తిండి గింజలు అందించే శక్తి వచ్చింది కరువు కాటకాలు నుండి బయటపడ్డారు. కానీ పాలకలచెరువుల ఫలితముగా తిండి లేక అలమటించిన స్థితికి రావడం సిగ్గుచేటు. చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడే యావత్తు ప్రపంచం జరుపుకుంటున్నది. హే మార్కెట్ అమరుల త్యాగాలతో మే దినోత్సవం ఎనిమిది గంటల పని హక్కులు సాధించుకోవడంతోపాటు ఇటువంటి దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాట పైకి తెచ్చింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే సమర నినాదాన్ని ఆచరణలో నిజం చేయటంలో మాత్రమే శక్తిని ప్రదర్శించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కార్నకు వ్యతిరేకంగా గత నాలుగు సంవత్సరాలుగా పోరాటాలు కొనసాగుతున్నాయి. రైతాంగ పోరాటాలు. స్కీం వర్కర్ల పోరాటాలు. మన రాష్ట్రంలో అంగన్వాడీల 42 రోజుల సమ్మె పోరాటం. ఎన్ఎస్పి కార్మికుల సమ్మె పోరాటాలు గ్రామపంచాయతీ కార్మికులు ఉపాధి కార్మికుల పోరాట వంటిది రాబోయే కాలంలో కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా వినింది ఘటన పని హక్కుకు కోసం పెద్ద ఎత్తున కార్మిక వర్గ పోరాటాలకు సిద్ధం కావాలనే స్ఫూర్తినిస్తున్నాయి. దోపిడి రహిత సమాజం కోసం మే డే స్ఫూర్తితో కార్మికులకం పోరాడాలని పిలుపునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల అధ్యక్షులు బాలకోటయ్య, కొండ ఏసుదాసు, ఇశ్రాయేలు, ఓర్పు, లోకయ్య, భవనిర్మాణ కార్మికులు మటుకు కొయ్య దావీదు, బోడయ్య, ఉదయ్ కుమార్, బాలరాజు, సంతోష్పాల్గొన్నారు.

## దేవినేని వారి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



**రిపోర్టర్ మార్టూరు,పెన్ పవర్ మే 01**

టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి రిసెప్షన్ వేడుకలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని నూతన వధూవరులు నిహార్, శ్రీ సాయి నర్మదలను ఆశీర్వదించారు.

## వృద్ధులకు ధీమా ఎన్ టి ఆర్ భరోసా

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

ఒకటవ తేదీ ఉదయం 6 గంటల నుండి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు,అనారోగ్య పీడీతులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తూ వారిలో ఒక ధీమాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు అన్నారు. గురువారం నగరంలోని 47వ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వ%ళి% ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ర్రా పాల్గొని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ వృద్దాప్య, వితంతు పింఛన్ దారులకు రూ.4వేలు, వికలాంగులకు రూ. 6వేలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వర రావు,ఇతర అధికారులు, టీడీపీ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరోలులో ఘనంగా మేడే వేడుకలు

**సిపిఎం సిఐటియు జెండాలను ఆవిష్కరించిన మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి పోసాని అంజమ్మ. షేక్ మాబు**

**మే డే వేడుకల్లో పాల్గొన్న సిపిఎం సిఐటియు నేతలు,కార్యకర్తలు**





**కొమరోలు పెన్ పవర్ మే 1**

కార్మికుల దినోత్సవమైన మే డే ను గురువారం కొమరోలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయ కూడలిలో ఇస్లాం పేటకు వెళ్లి ఆర్చి ప్రక్కన ఏర్పాటు చేసిన సిఐటియు సిపిఎం జండాలను మండల సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ సిఐటియు అధ్యక్షులు షేక్ మహబూబ్ ఆవిష్కరించారు. ఆ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి కార్మికుల సమస్యలు పరివర్ధిల్లాల, సిఐటియు అనుబంధ సంస్థలైన తాపీ మేస్త్రీలు, టైలర్లు వివిధ శాఖల చేతివృత్తుల వారు జీవనోపాధి సాగించుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని, నేతలు కార్యకర్తలు నినాదాలు చేశారు .ఆ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోసాని అంజమ్మ రామయ్య, సిఐటియు నాయకులు షేక్ మహబూబ్ తదితరులు మేడే ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసించారు .ఆ సందర్భంగా హాజరైన కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నేతలు సింగరయ్య, సుబ్బారెడ్డి, దివాన్ భాష ,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## 4న నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

ఈనెల 4వ తేదీ ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్ ఉన్న పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు వివాహ పరిచయ వేదిక కార్యదర్శి నాదెండ్ల రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగుసార్లు నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక సందర్భంగా అనేక మంది తెలుగు రాష్ట్రాలతో పాటుగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పాల్గొని జంటలుగా అయ్యారని తెలిపారు. అయితే వివాహ పరిచయ వేదిక కూడా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి నాయి బ్రాహ్మణ సోదరి సోదరీమణులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలోని నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి మధుబాబు, వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు పాతపాటి మధు, ఎం వెంకటరావు, గుంటూరు ఆదయ్య, సురేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

# మే 25 వరకు మైనారిటీ రుణాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని మైనారిటీస్ లబ్దిదారులకు (ముస్లింలు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పారిశీకులు) ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకం) నాలుగు స్లాబ్ లో ఇవ్వడం జరినదని,మైనారిటీ సబ్సిడీ రుణాల అరత కలిగిన లబ్ధిదారులు ఈనెల 25వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రకాశంజిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ధనలక్ష్మి కోరారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ పాస్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ పాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.00 లు వరకు కేటాయించినట్లు తెలిపారు. రెండవ స్లాబ్ క్రింది ఎ.సి అండ్ ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్ బాటరీ సర్వీసింగ్, సిల్స్, సెల్ ఫోన్ రిటైరీ సేల్స్, ఫుట్ వేర్ పాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు, వర్కింగ్ కాపిటల్, పాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.00 లక్ష నుండి రూ.3.00 వరకు కేటాయించినట్లు తెలిపారు మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం, పాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 నుండి రూ.5.00 లక్షల వరకు, నాలుగవ స్లాబ్ క్రింద ఆటోముటైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు,ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు కు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకై బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆమె తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణముల క్రింద ప్రకాశం జిల్లాకు 782 మంది లబ్దిదారులకు గాను రూ.602.50 లక్షల రూపాయల సబ్సిడీ, బ్యాంకు లోను రూ.602.50 లక్షలు రూపాయలు వెరసి మొత్తం రూ.1205.00 లక్షలు రూపాయలు లక్ష్యంగా కేటాయించినట్లు తెలిపారు. అరతలు మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, బౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శకులు) చెందిన వారై ఉండాలని, అభ్యర్థి వయస్సు 21-55 సంవత్సరముల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ.1,50,000/- , పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000/- లలోపు ఉండాలని తెలిపారు. కుటుంబములో ఒకరికి మాత్రమే అని,ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి గా ఉండాలన్నారు. మొత్తం లక్ష్యంలో 33.1/3శాతం మహిళలకు కేటాయించబడిందని తెలిపారు. అలాగే అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో-1 జతపరచాలన్నారు. రవాణ పథకం క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచాలన్నారు. ప్రకాశం జిల్లా నందు అరత, ఆసక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25 వ తేదీ లోపు ఆన్ లైన్ నందు నమోదు చేసుకొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమీషనర్ కు సమర్పించాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ధనలక్ష్మి తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ పనివేళల యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం, సంతపేట, ఒంగోలు వారిని.. లేదా ఈ 9849901157, 9951160149, 08592-230169 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రాజధాని మార్చకుండా పటిష్ట చట్టం ప్రకటించాలి

## ఏ.పీ.సి.సి. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

మూడు రాజధానులు 30 రాజధానులు అనకుండా ఆంధ్రప్రదేశ్ కు ఒకే రాజధాని అది అమరావతి మాత్రమే అనుకునేలా పటిష్టమైన చట్టం తీసుకురావాలని,అలాగే రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని ఏ.పీ.సి.సి. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటన లో కోరారు. గత 11 ఏళ్లుగా రాజధానికి సహాయం చేయకుండా చోద్యం చూస్తున్నారని ప్రధాని పై విమర్శలు చేశారు. మూడు రాజధానులు 30 రాజధానులు అనకుండా ఒకే రాజధాని అది అమరావతి అని పటిష్టమైన చట్టం తీసుకురావాలని రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం దగ్గర మోకరిల్లకుండా నిధులు సమృద్ధిగా కేటాయింపులు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ నాయకుల పైన అవాకులు చవాకులు పేలుతున్నారని స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదే అని మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని పవన్ కళ్యాణ్ కు శ్రీపతి హితవు పలికారు.

# శ్రీ నారాయణ స్వామి ఆశీస్సులతో మజ్జిగ చలివేంద్రం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 1**

అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి ఆశీస్సులతో నారాయణస్వామి హోటల్ సెంటర్లో గత పది సంవత్సరాల నుండి ఉచిత మజ్జిగ చలివేంద్రమును ముప్పాసేతు నారాయణరావు ఆధ్వర్యంలో జూన్ నెల వరకు మజ్జిగ పంపిణీ చేసి పాదచారులను, వాహనాదారులకు దాహార్తిని తీరుస్తున్న ఆయనను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావు కుటుంబ సభ్యులకు నారాయణస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, పాములపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు సమాజ పురోగతికి బలం

### ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మే 1**

మే 1, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మే 1 ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల అంకితభావాన్ని, త్యాగాలను స్మరించుకునే రోజు అని, సమాజ నిర్మాణంలో కార్మికులు నిరంతరం తమ శ్రమతో విశేష పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే మనం అభివృద్ధి చెందగలుగుతున్నామని అశోకరెడ్డి కొనియాడారు. కార్మికులు అంటే కేవలం శారీరకంగా పని చేసే వారు మాత్రమే కాదని, వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, నిర్మాణ రంగం నుంచి సేవా రంగం వరకు ప్రతి కార్మికుడు దేశ ఆర్థిక శక్తికి మూలస్తంభం అని,మన కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని ఎంతో ప్రాధాన్యతగా భావిస్తోందని, ఉద్యోగ భద్రత, సరైన జీతాలు సామాజిక భద్రత వంటి అంశాల్లో పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని, గిద్దలూరు నియోజకవర్గంలోనూ కార్మికులకు మద్దతుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా, ప్రతి కార్మికుడికి వందనాలు తెలియజేస్తూ, మేం మీతో ఉన్నాం, మీ హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడతాం. కార్మికుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యం అని అశోకరెడ్డి తెలియజేశారు.

## తొలిరోజు 92శాతం పింఛన్ల పంపిణీ





**గుడ్లూరు, పెన్ పవర్, మే 01**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా, సాధారణ పింఛనుదారులకు నెలకు 4 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నది. మండలం పరిధిలో తొలిరోజు 92 శాతం ఎన్టీఆర్; భరోసా పింఛన్ల పంపిణీ జరిగినదని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ముందు రోజే పంపిణీ దారులకు నగదును అందజేయడంతో పాటు, ఉదయాన్నే పంపిణీ మొదలు పెట్టాలని ఆదేశాలు సిబ్బందికి తెలియజేయడంతో, ఒకటవ తేదీ ఉదయాన్నే పంపిణీ మొదలు పెట్టి, పింఛను దారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. చాలా గ్రామాల్లో పంపిణీదారులతో పాటు స్థానిక నాయకులు కూడా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు; ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకటవ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశాలు ఇవ్వడంతో, ముందురోజే పంపిణీదారులకు నగదును అందజేసి, ఉదయాన్నే పంపిణీ ఏర్పాట్లు చేసి 92 శాతం వరకు పంపిణీ చేయించడం జరిగినదని అన్నారు. మిగిలిన పింఛన్లను మరుసటి రోజు అనగా నేడు పంపిణీ చేయడం జరుగునని ఎంపీడీఓ ఈ సందర్భంగా తెలియజేశారు.

## మండవ మురళీకృష్ణకు ఘన సన్మానం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నికైన మండవ మురళీకృష్ణ కి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య,సంఘ సభ్యులు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ నగర్ లోని కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్యను మరింత పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్ లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్థవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, ఆళా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగబోయిన భాస్కరరావు, పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగలకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 30 పోలీస్ యాక్టు కొనసాగింపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో మే 01 నుండి 31 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు.

# కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం.

### మేడే వేడుకల్లో పాల్గోన్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే1**

గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీపంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్, గిద్దలూరు నగర పంచాయతీ ప్రాంగణంలో నగర పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన "మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని .ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడిందన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపిందని. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న





ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారింది అని అన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు. అయితే గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ.. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక లోకానికి అండగా వుంటుందని". పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు అవులయ్య, పట్టణ కౌన్సిలర్లు, , నాయకులు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గోన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

### - కార్మిక వర్గానికి సిపిఎం పిలుపు
### - సుందరయ్య భవన్ లో మేడే జెండా ఆవిష్కరణ






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం సుందరయ్య భవన్ ఆవరణలో సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చెయ్యడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడీని తీవ్రతరం చెయ్యటానికి బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది అన్నారు బలమైన కార్మిక ప్రతిఘటన వలన ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా ఆపగలిగామన్నారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలకు పాతరేయాలని చూస్తోందని, ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహ అనేక హక్కులు కోల్పోతామన్నారు. ఇప్పటికే బహుళజాతి సంస్థలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో సంఘాలు పెట్టకుండా యజమానులు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి కలిసి రావాలని ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల ఆశాజ్యోతి, అమర జీవి కామ్రేడ్.పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి సందర్భంగా ఒంగోలు సుందరయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కమిటి సభ్యులు బీ రఘురామ్, కంకణాల రమాదేవి, పి కల్పన సిపిఎం సీనియర్ నాయకులు గంధం నరసయ్య, జి శేషయ్య , జి శ్రీనివాసులు, ఎం ఎల్ వి ప్రసాద్ రావు ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, కె గురుస్వామి, జి రవికుమార్, తిరుపతయ్య లక్ష్మీనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**కొమరోలు లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్ వలి.**

**మహిళలకు పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో.**



**కొమరోలు పెన్ పవర్ మే 1**

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. కొమరోలు లోని గ్రామ సచివాలయం 3 నూతన భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు .ఆ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందేందుకు వచ్చిన యువతులు, మహిళల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు .ఆ సందర్భంగా యువతులు మహిళలకు ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు . యువతులు ,మహిళల అభివృద్ధికి ,వారి కుటుంబాలు ఆర్థికంగా సర్వతోముఖాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు



చేసిందని ఆయన తెలిపారు. మూడు నెలల పాటు 50 సంవత్సరాల వయసులోపు మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేశారని ,75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని, శిక్షణ పూర్తి కాగానే పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ తో పాటు 25 వేల రూపాయల విలువ చేసే కుట్టు మిషన్ ను ఉచితంగా అందించగలరని ఆయన తెలిపారు సర్టిఫికెట్ ఆధారంగా మహిళలు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చు అని వివరించారు సక్రమంగా శిక్షణా కేంద్రానికి హాజరుకాని వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. కావున మండలంలోని యువతులు మహిళలు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఇంచార్జ్ శిరీష, శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు చంద్రగిరి లక్ష్మి తదితర మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 1**

పట్టణంలో యుటీఎఫ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి అధ్యక్షతన సీనియర్ నాయకులు వి మాలకొండారెడ్డిచే యుటిఎఫ్ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 1886న అమెరికాలోని షికాగోలో కార్మికుల బలిదానాల కారణంగా "మే డే" జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈబలిదానాల మేరకు కార్మికులకు రోజుకు 8 గం పని విధానాన్ని అమలుకు చట్టాలు చెయ్యడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ రూపంలో కార్మికుల హక్కులు హరించే ప్రయత్నం చేయడాన్ని ఖండిస్తున్నట్లు వి మాలకొండారెడ్డి జె వి వి నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేటీకరణ ఫలితంగా కంపెనీలు కార్మికుల పనిగంటలు పెంచి, ఉద్యోగాలు, జీతాలు తగ్గించి కార్మికుల్లో అశాంతికి కారణమవుతున్నాయన్నారు. కె కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ విధానాలు వలన 5% ధనవంతుల దగ్గర 70% సంపద, 50% ప్రజల వద్ద కేవలం 3% సంపద ఉందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు 5 సం చెయ్యాల్సిన పే రివిజన్ ను అమలు చెయ్యడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు, రోజువారి జీతాలు అమలు ఉద్యోగుల శ్రమ దోపిడి మాత్రమే అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి రాము మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతుంటే కేంద్రం 2026 తరువాత పెన్షన్ రివిజన్ ఉండదని ఆర్థిక బిల్లు ద్వారా పార్లమెంట్ లో ఆమోదించుకోవడం దారుణ చర్య అన్నారు. షేక్ ఖాజా రహంతుల్లా మాట్లాడుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నరసింహం, బ్రహ్మయ్య, మల్లికార్జున్, బాలకృష్ణ, ఋష్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు...



**పొన్నలూరు పెన్ పవర్ మే 1**

స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో గురువారం ఏపీ 1104 యూనియన్ విద్యుత్ కార్మిక సోదరులు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి డివిజన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు అనంతరం పలువురు మాట్లాడుతూప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి , ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కే సిహెచ్ నాగయ్య, మరియు డి మనోహర్ కార్యదర్శి , కార్యవర్గ సభ్యులు వీ మనీష్ బాబు, ఏ రమణారెడ్డి, వై ఏకోనారాయణ, పి వెంకటేశ్వర్లు, డివి కిషోర్, జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం 4వ రోజు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. 4వ రోజు 36 మంది విద్యార్థులు హాజరయ్యారు. లక్ష్మీ , హేమ వాలంటీర్లు విద్యార్థులచే ధ్యానం చేయించారు. వెంకయ్య మాస్టర్ స్పోకెన్ ఇంగ్లీషు గ్రామర్ లో సెంటెన్సెస్ గురించి పిల్లలకు బోధించారు. పుస్తక పఠనం, స్టోరీ టెల్లింగ్ - మరో గ్రంథాలయ ఉద్యమ కారులు మంచికంటి వెంకట్ విద్యార్థినీ విద్యార్థులచే కథలు చదివించడం, కథలు చెప్పించడం, పుస్తకాలు చదివించారు. టి. శ్రీనివాసరావు పిల్లలతో యోగాసనాలు చేయించారు. క్రాఫ్ట్, లూసిడా హ్యాండ్ రైటింగ్ నందు ఆర్. బిందుమణి పిల్లలకు శిక్షణ ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, ఉపాధ్యాయులు డి.ప్రసాద్ పిల్లలకు జానపద గీతాలు నేర్పించారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించి, పిల్లలను రిసోర్స్ పర్సన్స్ ను కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని, వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పాలెంలో ప్రసన్న ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట...




**షణ్ముఖ వెలుగు పొన్నలూరు మే 1**

మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో, భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాలతో, గ్రామ ప్రారంభంలో 23 అడుగుల ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట జరిగింది. భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో మండలములోని భక్తులు గ్రామంలోని ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## సిఐటియు జెండాను ఆవిష్కరించిన నాయకులు

**కొనకనమిట్ల పెన్ పవర్ మే 1**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ,గొట్లగట్టు, పెదారికట్ల గ్రామాలలో బస్టాండ్ సెంటర్లలో లో మేడే సందర్భంగా సిఐటియు జండాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు,పి బాల నర్సయ్య లు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేడే ఆవశ్యకత గురించి వివరించారు. కార్పొరేటు సంస్థలు పని దినాలను పెంచే దిశగా అడుగులు వేస్తున్నారని వారి ఆలోచన విధానాన్ని తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత అవసరం ఎంతైనాఉందన్నారు. కార్మికుల ఐక్యత,మేడే వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు,పి బాల నరసయ్య,గార్లదిన్నెమాజీ ఎంపిటిసి మిట్నాల పెద్దన్న,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అనాథ బాలల పట్ల స్పందించిన అధికార యంత్రాంగం



**పొదిలి, పెన్ పవర్, మే 1**

మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు అనాధ బాలల పట్ల అధికార యంత్రాంగం స్పందించింది రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి దృష్టికి అనాధ బాలల విషయం వెళ్లడంతో, స్పందించిన మంత్రి అనాధ బాలల విషయం గురించి పట్టించుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు దీంతో జిల్లా కలెక్టర్ తమీం అన్సా రియా ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత అధికారులను మర్రిపూడి గ్రామానికి గురువారం నాడు పంపించారు కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిపిఎస్ మరియు ఐసిడిఎస్ అధికారులు మర్రిపూడి గ్రామానికి వచ్చి పిల్లల పరిస్థితులను పరిశీలించారు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని బాలల సంరక్షణ అధికారి ఐ శ్రీ లక్ష్మి తెలిపారు పిల్లలకు చదువుల విషయంలో గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు లేదా ప్రభుత్వ పరిధిలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోమ్ లలో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు అలాగే మిషన్ వాత్సల్య పథకం వర్తించే విధంగా సహాయమందిస్తామని వారు చెప్పారు ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారి శ్రీలక్ష్మి అనాధ పిల్లలైనా కొండ్రు అరవింద్, కొండ్రు మేషక్, రూబిక లతో ఆప్యాయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు సిడిపిఓ మాధవి లత మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని జూన్ 12వ తేదీ వరకు ముగ్గురు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తామని పిల్లల సంరక్షకులకు చెప్పారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సుచరిత, మహిళా పోలీస్ కృష్ణవేణి, అంగన్వాడి కార్యకర్తలు ఎం కేజీ ఎమ్మ, కెపి హైమావతి, గ్రామ పెద్దలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ మండల తహశీల్దార్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన దర్శి తాహసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్




**దొనకొండ మే 1 పెన్ పవర్**

మండలంలో అదనపు బాధ్యతలు చేపట్టిన దర్శి తాహశీల్దార్ ఎం శ్రావణ్ కుమార్ ను పలువురు నాయకులు మరియు ఆఫీస్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో పూలమాలలతో సన్మానించి భారీగా అభినందనలు తెలిపారు. అనంతరం ఆయాచాకాల సిబ్బందితో పలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రేపు జరగబోయే ప్రధానమంత్రి మోడీ కార్యక్రమంలో ఎటువంటి ప్రణాళిక ఏమిటి అని తెలుసుకోవడం జరిగింది. సందర్భంగా తూహశీల్దార్ ఎం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న తహసిల్దారును మెడికల్ సెలవుల్లో నెల రోజులు వెళ్ళటం జరిగిందని అందులో భాగంగానే దర్శి లో విధులు నిర్వహిస్తున్న నన్ను ఇక్కడ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు ఇవ్వటం జరిగిందని ప్రజలకు సందేశం ఇస్తూ ఎవరైనా ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తాహశీల్దార్ని కలిస్తే మీ యొక్క సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు రెవెన్యూ శాఖ సిబ్బంది పంచాయతీ మరియు మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది అందరూ పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 1**

కార్మికుల శ్రేయస్సు కోసం, చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, కార్మిక శాఖ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రయోజనాలు, పథకాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చిందని, చట్టాలు, శాసనాలపై కార్మికులకు అవగాహన ఉండాలని సూచించారు. కార్మిక చట్టాలపై శ్రామికులు చైతన్యవంతులైతేనే వారికి ఉన్న హక్కులు, ప్రయోజనాలను పొందగలుగుతారన్నారు. చట్టాలు, శాసనాలు, పరిహారం పొందడం, ఇ-నామినేషన్, ఇ-శ్రమ్ కార్డు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాల గురించి కార్మికులు సమగ్రంగా తెలుసుకోవాలని కోరారు. ఇ-శ్రమ్ కార్డును, లేబర్ కార్డును ప్రతి కార్మికుడు తీసుకోవాలని, అప్పుడే వివిధ పథకాలు,బీమా వర్తిస్తుందని, లేబర్ కార్డు లేకపోతే పనికి కూడా అర్హత ఉండదని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు తెలిపారు. అసంఘటిత కార్మికుల చట్టాలు, హక్కులు మరియు అందుబాటులో ఉన్న సామాజిక భద్రతా పథకాల గురించి అవగాహన పెంచడంపై వారం రోజులుపాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మహమ్మద్ మాట్లాడుతూ కార్మికులకు హ క్కులతోపాటు బాధ్యతలు ఉంటాయని, వాటిని సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరముందన్నారు. కార్మికులకు ఎలాంటి న్యాయ సహాయం అవసరమైన కనిగిరి కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే డే వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ సీపీ జిల్లా టియూసి అధ్యక్షులు మితికెల గురవయ్య




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 1**

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన మేడే వేడుకల్లో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ టీయూసి అధ్యక్షులు మితికేలా గురవయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జూపూడి ప్రభాకర్ రావు, వైఎస్ఆర్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవి, వైయస్సార్ సిపి పట్టణ అధ్యక్షులు కటారు శంకర్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ అధ్యక్షులు బొట్లా సుబ్బా రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా లతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సిమెంట్ అండ్ ఐరన్ వెల్ఫేర్ అసోసియేషన్

### పాలకవర్గ ప్రమాణ స్వీకారం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

ఒంగోలు నగర సిమెంట్ అండ్ ఐరన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం గురువారం ఉదయం బైపాస్ రోడ్డు లోని అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగినది. ఏప్రిల్ లో నగరంలోని డీలర్ల సమావేశంలో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి విదితమే. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు నిడమానూరు హనుమంతరావు, ఉపాధ్యక్షులు కుంచాల శంకర్, కార్యదర్శిగా సాయన వెంకట్రావు, సంయుక్త కార్యదర్శిగా సోమల ఆనందబాబు, కోశాధికారిగా బొల్లినేని శ్రీను, కార్యవర్గ సభ్యులుగా పబ్బిశెట్టి గోపి, మట్టా సురేష్, గుంజి మహేంద్ర, దాచర్ల శివయ్య, ఉప్పలపాటి రామ భద్రరాజు లచే సంఘ గౌరవ అధ్యక్షులైన బత్తినని తిరుపతి స్వామి,కందుల శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీనివాసరావు, నాయన అంజయ్య, చాగంటి సుబ్బారెడ్డి లు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగినది.

## పారిశుధ్యాన్ని పరిశీలించిన కమిషనర్ నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పారిశుధ్యాన్ని గురువారం నాడు కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి పరిశీలించారు పట్టణ శివారు ప్రాంతాలైన కాటూరి వారి పాలెం ఎస్టీ కాలనీ, నాయి బ్రాహ్మణ కాలనీ, చిన్న బస్టాండు, పెద్ద బస్టాండ్ సెంటర్లు, ఆంజనేయ స్వామి వీధి తదితర ప్రాంతాల్లో కమిషనర్ నారాయణరెడ్డి స్వయంగా పర్యటించి అక్కడి పారిశుద్ధపు పరిస్థితులను పరిశీలించారు అలాగే ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా, నగర పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో వేయాలని కమిషనర్ నారాయణరెడ్డి సూచించారు పారిశుద్ధ్యం పట్ల ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ నారాయణరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి వెంకటనారాయణ ప్రతాప్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి సురేష్ బాబు, మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన బుర్రా





**కందుకూరు పెన్ పవర్, మే 1**

పట్టణంలోని 14వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు సాదు మాధవరావు తండ్రి ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించారు. గురువారం మాధవ స్వగృహం కు వెళ్ళి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. మాధవ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వలేటివారిపాలెం మండలంలోని కొల్లూరి నరసయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. బుర్రా వెంట వైసిపి నాయకులు తోకల కొండయ్య, అప్పనబోయిన రాజేష్, ముప్పవరపు కిషోర్, రహీం, అనుమోలు లక్ష్మీనరసింహం, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## జగన్‌ను కలిసిన తూమాటి



**కందుకూరు పెన్ పవర్ మే 1**

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు ని వై.ఎస్.ఆర్.సి.పి బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.ఆర్.సి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు తాడేపల్లిలో ఆయన నివాసంలో జగన్మోహన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో బాపట్ల పార్లమెంట్ పరిశీలకుడిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. వైఎస్సార్సిపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎన్డీఏ కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు. తాను మొదటినుంచి జగన్మోహన్ రెడ్డికి విధేయుడుగా ఉన్నానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## కొమరోలు మీదుగా అమరావతికి క్యూ కట్టిన ఆర్టీసీ బస్సులు

**మే 2 తేదీన అమరావతిలో నిర్వహించనున్న రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం.**

**విశిష్ట అతిథిగా హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.**

**కొమరోలు పెన్ పవర్ మే 1**

కడప జిల్లా నుంచి అమరావతికి కొమరోలు మీదుగా ఆర్టీసీ బస్సులు గురువారం క్యూ కట్టి తరలి వెళ్లాయి. అమరావతిలో ఈనెల రెండవ తేదీన రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఆ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. ఆ సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నది. బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయుటకు వీలుగా కడప జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులను అమరావతికి చేర్చేందుకు చర్యలు తీసుకున్నారు. దీనితో కడప, అన్నమయ్య జిల్లాలలోని కడప, రాజంపేట జమ్మలమడుగు ,పులివెందుల, రాయచోటి ,మైదుకూరు ప్రొద్దుటూరు ,తదితర ఆర్టీసీ డిపోల నుంచి బస్సులను అమరావతికి తరలించే చర్యలు తీసుకున్నారు. దీనితో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కడప జిల్లా వైపు నుంచి అమరావతికి కొమరోలు మీదుగా ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాయి. బస్సులు వరుస క్రమంలో తరలి వెళ్ళటంతో ప్రజలు ఆసక్తిగా గమనించారు. బస్సుల ముందు భాగం అద్దంపై పీఎం ప్రోగ్రాం గుంటూరు అని స్టిక్కర్లు అతికించారు.




# ఘనంగా కలిశ ప్రతిష్ట మహోత్సవం









**కందుకూరు పెన్ పవర్,మే 1**

పట్టణంలోని ముదిరాజ్ పాలెం లో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయం వద్ద విమాన శిఖర కలశ పున ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులచే అఖండ హోమాలు కలిశం ప్రతిష్ట, మహా కుంభాభిషేకం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టారు. రామ నామ స్మరణ లతో ఆ ప్రాంతం మారుమోగింది. కార్యక్రమానికి పట్టణ నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణాన్ని ప్రజలు ఆనందంగా తిలకించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భారీగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, చక్కా కేశవరావు, డాక్టర్ తన్నీరు మల్లికార్జున తదితరులు పాల్గొని కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు. మోసంగి ప్రసాద్, హోరి, బాలాజీ, రాజు వెంకటేశ్వర్లు, తారక, రామరాజు, విజయ్, మధుబాబు, నరేష్ కృష్ణంరాజు, శ్యాంప్రసాద్, చిన్నారావు, వేణు, ప్రసాద్, అయ్యప్ప, రమేష్, పోతురాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థుల దీపప్రజ్వలన కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, మే 1:**

సరోజినీ దేవి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సర విద్యార్థుల దీపప్రజ్వలన కార్యక్రమం గురువారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్, ఆయన సతీమణి కె. ఇంద్రా దేవి, కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వి. హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఇది సేవామూల్యాలపై ఆధారపడిన జీవిత విధానం అని పేర్కొన్నారు. నర్సింగ్ విద్యార్థులు తమ భవిష్యత్తు పట్ల నమ్మకంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నర్సింగ్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉత్తమ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కె. ఇంద్రా దేవి మాట్లాడుతూ, నేటి సమాజంలో కారుణ్యం చాలా కొరవడిందని, ప్రతి నర్సింగ్ విద్యార్థి ఇతరుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, నర్సింగ్ సేవల్లో అగ్రగామిగా నిలిచిన ఫ్లోరెన్స్ నైటింగేల్ ను ఆదర్శంగా తీసుకొని, ఆమె నిబద్ధతను ప్రతీ విద్యార్థి అనుసరించాలన్నారు. ఆ తరువాత, డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ, నర్సింగ్ విద్యార్థులు ఆసుపత్రులలో కమర్షియల్ లాభాల కంటే ప్రజలకు అత్యవసర సమయంలో సేవలందించి వారి మనసులను గెలవాలని ప్రేరణనిచ్చారు. వారు సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపల్ నర్సింగ్ కళాశాల హెడ్ పి. జ్యోతి మాట్లాడుతూ, తమ సంస్థ విద్యార్థుల్లో క్షమ, సహనం, సేవా ధృక్పథం వంటి విలువలను నూరిపోస్తుందని తెలిపారు. నర్సింగ్ వృత్తిని ఒక కళగా అభివర్ణిస్తూ, ఇది శ్రద్ధ, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వృత్తి అని వివరించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్టాఫ్ విద్యార్థులు డా. కె. విజయ శ్రీనివాస్ దంపతులను ఘనంగా సత్కరించారు. అంతేకాక, నర్సింగ్ విద్యలో నేర్చుకుంటున్న విలువలు, సేవలు ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన కళా ప్రదర్శనకు ప్రశంసలు లభించాయి.ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్టాఫ్, విద్యార్థులు తో ప్రకాశం కళాశాల వివిధ డిపార్ట్మెంట్ల హెడ్స్ పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలి- మన్నేపల్లి కార్తీక్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మే 1**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలని మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో నేడు అమరావతిలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి మరియు రాజధానికి నిధులు కేటాయించి మన రాష్ట్ర పర్యటనకు వస్తున్న సందర్భంగా సిఎస్పురం మండల ప్రజలు, టిడిపి , బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గిద్దలూరులో భారీ వర్షం

**నేల కూలిన పురాతన వేప చెట్టు**

**జలమయమైన లోతట్టు ప్రాంతాలు**







**గిద్దలూరు పెన్ పవర్ మే 1**

గిద్దలూరు లో గురువారం నాడు ఉరుములు, మెరూపులతో కూడిన వర్షం కురిసింది. భారీగా వీచిన ఈదురుగాలులకు ఎస్వీ కాలేజీ రోడ్డు లో గల పురాతన వేపచెట్టు కూలి రోడ్డు అడ్డంగా పడింది, దీంతో గిద్దలూరు-పొరుమామిల్ల మార్గంలో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షం తో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. దాదాపు గా మోకాలి లోతు నీరు రోడ్లపై పారాయి. కశెట్టివారి వీధి , పాండు రంగారెడ్డి నగర్ , కోటగడ్డవీధి, అంకాలమ్మ వీధుల్లో రోడ్లపై మోకాటిలోతు నీరుపారాయి. ఇంకా అక్కడక్కడా చెట్లు నేల కూలాయి. అయితే వాతావరణం చల్లబడింది.

# మేడే స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ**






**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

మేడే పర్వదినం సందర్భంగా సిపిఐ జిల్లా సమితి కార్యాలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ముదివర్తి రాఘవరావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతూ దేశం నేడు సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నదని కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ లోని పెహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులను 28 మందిని అత్యంత పాశవికంగా కాల్చి చంపారని, ఈ దాడి దేశంలోని రక్షణ రంగం,నిఘా వర్గాల వైఫల్యం కారణంగానే జరిగిందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి ప్రకటించడం అంటే ఇంత కంటే వైఫల్యం మరొకటి లేదని అయన అన్నారు.అందుకే దేశంలోని కార్మిక వర్గం, దేశ ప్రజలు ఈ దేశాన్ని రక్షించుకోవలసిన పరిస్థితులు నేడు ఏర్పడ్డాయని అన్నారు. అనంతరం నగరం లోని డి మార్ట్ సెంటర్, రిమ్స్ హాస్పిటల్, నెల్లూరు బస్టాండ్, బి యస్ యన్ యల్ కార్యాలయం, అద్దంకి బస్టాండ్ ముఠా కార్మిక సంఘం కార్యాలయం, ఆర్ టి సి బస్టాడ్, ఎలక్ట్రికల్ ముఠా, బేవరేజస్ గోడౌన్ లవద్ద జెండాలు ఎగురావేశారు. అనంతరం నగరంలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమం లో ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్ర నాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్,యు. ప్రకాశరావు,యస్. డి. సర్దార్, కారుమూడి నాగేశ్వరరావు, ఐ. రామయ్య,నూనే మోహన్ రావు,బి.యస్.యన్.యల్ నాయకులు కె.అంజయ్య, బ్యాంక్స్ యూనియన్ నాయకులు పి. కె. రాజేశ్వరరావు, సుబ్బారావు, రాజీవు, యస్ టి యు నాయకులు ఆదినారాయణ, ముఠా కార్మిక సంఘం నాయకులు సుభాన్ నాయుడు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకట్రావు, పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

# ఐక్యతకు నిదర్శనం మేడే -మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 1**

కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మే డే కార్మికుల ఐక్యత వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ పోరాటాలకు నిదర్శనంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుంటామని సిఐటియు మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి అన్నారు. చంద్రశేఖరపురం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధిక లాభాలు పొందుతూ కనీసం కార్మికులకు మౌలిక వసతులైన తిండి, బట్ట, నివాసం ఉండటానికి ఇల్లు మొదలు సౌకర్యాలు కల్పించకుండా రోజుకు 16 నుండి 20 గంటల వరకు




నిద్రాహారం లేకుండా పనిచేసేవారని తెలిపారు. పని స్థలాలలో సరైన వసతులు లేక కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే వారిని, ఈ పరిస్థితులలో తమ హక్కుల కోసం శ్రమ దోపిడి నుండి భయపడేందుకు కార్మికులు ఐక్యతతో పోరాడి సాధించుకున్న రోజే మేడే. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగ కార్మికులకు కొత్త వెలుగు నింపుకున్న చారిత్రాత్మక చైతన్యంకు నిదర్శనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ భద్రత లేకపోవడంతో ఇప్పుడు అనేక సమస్యలతో కార్మిక వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రానున్న రోజుల్లో అందరం కలిసికట్టుగా మన హక్కులను కాపాడుకునేందుకు మరింత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి రఫియా, కార్మికులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మనసున్న మారాజులకు రుణపడిఉంటా

**మీ అభిమానం జీవితాంతం మరవలేను'అక్కున్నచేర్చుకున్నతీరు అభివర్ణించలేను**

**నియోజకవర్గం నాకు పెద్ద కుటుంభాన్నిఇచ్చింది -సదా నేను మీలో ఒకడినే,మీతోనే ఉంటా -ఎమ్మెల్యేతాటిపర్తి**







**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగోండపాలెం పెన్ పవర్ మే1**

యర్రగోండపాలెం నియోజకవర్గ ప్రజలు మనసున్న మారాజులని,నన్ను అభిమానించే మీ మనసులకు సదా రుణపడిఉంటానని,ఇంతపెద్ద కుటుంభంలో నన్ను ఒకడిగా బావించే మీ మంచిమనసులకు జీవితాంతం ఫిదాఅయ్యినని ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ అన్నారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఆయన అభిమానులు నిర్వహించిన ర్యాలి ,అభినందనవేడుక నభూతో నభవిష్యతో అన్నరీతిగా జరిగింది,పట్టణంలోని నాలుగుదిక్కులు ఆయన అభిమానులతో పట్టణంక్రిక్కిరిసింది.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన ఆయనకు ఆద్యాంతం అభిమానులు పూలమాలలతో,శాలువలతో శుభాకాంక్షలు తెలుపడం పండుగ వాతవరణాన్ని తలపించింది.ఓ ఎమ్మెల్యే జన్మధిన వేడుక రాష్ట్రప్రజలందరు యర్రగోండపాలెం వైపు తమ చూపు త్రిప్పుకునేలా జరగడం చర్చాంశనీయంగా మారింది. ఈ సందర్భంగా వైష్ణవి ఫంక్షన్ హాలులో జరిగిన జన్మధిన వేడుక కార్యక్రమంలో తాటిపర్తి చంద్రశేఖర్ కు భారిగా తరలివచ్చిన నాయకులు,కార్యకర్తలు అభిమానులు శాలువలతొ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు,యర్రగోండపాలెం నియోజకవర్గం అంటేనే జగనన్నను అభిమానించి ఆరాదించే గడ్డ అని,నేను యర్రగోండపాలెం నుండి పోటిచేసే అదృష్ట అవకాశాన్ని జగనన్న కల్పించడం గోప్పవరమని అన్నారు.ఈరోజు నాపుట్టినరోజును ఇంతఅట్టహాసంగా చేస్తున్నాతీరు చూస్తుంటే ఈ జన్మ యర్రగోండపాలెం ప్రజలకే అంకితమని,నియోజకవర్గ ప్రజల అభిమానపు ప్రేమనాకు దొరకడం జన్మధన్యమైందని అన్నారు.రాష్టంలో నేడు కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆటలాడుతుందని,ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలే త్రిప్పికొడతారని అన్నారు.ప్రకాశం జిల్లాలో టిడిపిలోని ఆధిపత్యపోరులో ఆపార్టివారే వీరయ్యచౌదరిని హతమార్చి,వైసిపి మీదా నిందాఆరోపణలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ఏ ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి,యంపిటిసి,సర్పంచ్ లుగా ఎన్నికకాని ఇద్దరు మంత్రులుగా ఉండటం దౌర్భాగ్యం అని,ఒకడు దత్తపుత్రుడు,మరోకడు ముఖ్యమంత్రి పుత్రరత్నమని,వీరా మన రాష్టాన్ని ఏలేది అంటు విమర్శలు గుప్పించారు.విధ్యాశాఖమంత్రి దెబ్బకు విధ్యావ్యవస్ద సర్వనాశనం అయ్యిందని,ఇటివల విడుదల అయిన పది,ఇంటర్ ఫలితాలే నిదర్శనమని అన్నారు.అటవిశాఖమంత్రి దెబ్బకు జింకలు పులులు చచ్చిపోతున్నాయని,పర్యావరణం నాశనం అయ్యిందన్నారు.స్దానిక సంస్దల ఎన్నికల్లో కుట్రలు చేసిన తీరు అందరు గమనించారని,రేపటి స్దానిక సంస్దల ఎన్నికల్లో వైయస్సాఆర్ సిపి జెండా దెబ్బ చూపాలన్నారు.టిడిపిలో మూడు వర్గాలున్నాయని,ప్రభుత్వం అమలు చేస్తున్నా తప్పుడు విధానాలను ఎండగడతామని,ఎవరి తాతముత్తాతలు దిగివచ్చిన వైసిపి జెండా పవరును ఆపలేరని అన్నారు.ఎవడైన అన్యాయంగా ,అవినీతిగా వైసిపి నాయకులను,కార్యకర్తలను టచ్ చేస్తే రాబోయేరోజుల్లో జగనన్న 2.0 ద్వారా వాళ్ళసంగతి తేలుస్తామని,బట్టలు ఊడదీసి నియోజకవర్గంలో నిలపేడతాం అన్నారు.దుర్మార్గం శృతీ మించితే జగనన్న సైనికులు ,వందల్లో కాకుండా వేలల్లో వస్తారని అని న్యాయబద్దంగా నడుచుకోవాలన్నారు.నా జన్మధినం సందర్భంగా రక్తధానం చేసిన నాతమ్ముళ్ళకు వందనాలని,ఏ ఆపదలో నైన తనకు ఫోన్ చేస్తే స్పందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి భారిగా నాయకులు ,కార్యకర్తలు ప్రజలు తరలి రావడంతొ పట్టణం క్రిక్కిరిసింది.

## విద్యాభివృద్ధి పట్ల ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

**మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1**

విద్యాభివృద్ధి పట్ల రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు గురువారం సాయంత్రం పట్టణ శివారులోని జువ్వలేరు రోడ్డులో గల కస్తూరిబా గాంధీ పాఠశాలలో నిర్మిస్తున్న నూతన జూనియర్ కళాశాల భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి తోనే సమాజాభివృద్ధి కూడా అన్ని విధాల జరుగుతుందన్నారు అక్షరం లోనే అభివృద్ధి దాగి ఉందనే నానుడిని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగపర చుకొని అందరూ అక్షరాస్యులుగా ఎదగాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆకాంక్షించారు ముఖ్యంగా బాలికలు చదువు ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శోభన్ బాబు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, కస్తూరిబా గాంధీ పాఠశాల కు చెందిన అధ్యాపకులు, తెలుగుదేశం నాయకులు ఆవులూరి ఎల్లమంద, ముల్లా కుద్దూస్, వీరిశెట్టి సురేష్, షేక్ అల్లాబకాష్ , సోమిశెట్టి శ్రీదేవి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సమస్యలను పరిష్కరించాలి




**పామూరు, పెన్ పవర్, మే1**

పట్టణంలో ఆధార్ కేంద్రాలు మూత పడటంతో ఇబ్బందులు పడుతున్నామని ఆధార్ కేంద్రాలను పరిష్కారం చేయాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ, చిరునామా, పేరు కరెక్షన్, ఫోటో అప్డేట్, మొదలగు మార్పులు చేర్పులు చేయాలంటే పట్టణంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేక విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ కేంద్రాలు నడుపుతున్నారు. ఆరు నెలలుగా ఆధార్ సేవలు కనుమరుగయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఈ కేవైసీ చేయించుకోవడంలో ఆధార్ అప్డేట్ అడగడంతో ప్రజలు మండలంలోని చట్టుమడుగు, బొట్లగూడూరు, నుచ్చుపోదా పలు గ్రామ సచివాలయాలకు వెళ్లి ఈ కేవైసీ కోసం ఆధార్అప్డేట్ వెళితే ఈరోజు కుదరదు మీరు టోకెన్ తీసుకొని రేపు రండి అని సచివాలయ సిబ్బంది అంటున్నారని ప్రజలు తెలిపారు. పట్టణంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో మండుటెండలో మండలంలోని ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతుంటే మండుటెండలో పట్టపగలు చుక్కలు కనిపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మిట్టమీద పల్లెలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి

*మిట్టమీద పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం.*

*కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి.*

**కొమరోలు పెన్ పవర్ మే1**

కొమరోలు మండలం మిట్టమీద పల్లె గ్రామం లోని పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంలోని పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరిగాయి .గురువారం ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డికి గ్రామం వెలుపల ఆలయ కమిటీ సభ్యులు , గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికి ఆలయం వద్దకు చేర్చారు .ఆలయ ముఖ ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో ఆశీర్వచనాలతో కృష్ణ కిషోర్ రెడ్డికి స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆయన పట్టాభి రామచంద్రస్వామిని ప్రార్థిస్తూ ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించే విధంగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వేద పండితులు మంగళ హారతి పట్టి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి తోపాటు పలు గ్రామాలకు చెందిన టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేవా భావం ఎంతో గొప్పది

**మార్కాపురం శాసనసభ్యులు కందుల**

**పొదిలి, పెన్ పవర్, మే 1**

సేవా భావం అన్నింటికన్నా ఎంతో గొప్పదని మార్కాపురం నియోజ కవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పొదిలి పట్టణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ సమాజంలో సేవా భావం కలిగిన వారు సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు పేదలకు ఎంతో కొంత సాయం చేసినప్పుడే నిజమైన సంతృప్తి ఉంటుందన్నారు అటువంటి కోవలోకి గునుపూడి భాస్కర్, ఆయన సోదరు లు వస్తారని కందుల చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, మహిళా తెలుగుదేశం నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఉపసర్పంచ్ సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, తానికొండ వెంకట్రావు, షేక్ జిలాని భాష , పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్



ఇమాంస, తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, షేక్ రసూల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం లేక ప్రజల అవస్థలు

**పామూరు, పెన్ పవర్, మే1**

పట్టణంలో ఆధార్ కేంద్రాలు మూత పడటంతో ఇబ్బందులు పడుతున్నామని ఆధార్ కేంద్రాలను తెరిచి సమస్య పరిష్కారం చేయాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ, చిరునామా, పేరు కరెక్షన్, ఫోటో అప్డేట్, మొదలగు మార్పులు చేర్పులు చేయాలంటే పట్టణంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేక విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ కేంద్రాలు నడుపుతున్నారు. ఆరు నెలలుగా ఆధార్ సేవలు కనుమరుగయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ చేయించుకోవాలని కోరడంతో ఆధార్ అప్డేట్ కోసం ప్రజలు మండలంలోని చట్టుమడుగు, బొట్లగూడూరు, నుచ్చుపోదా పలు గ్రామ సచివాలయాలకు వెళ్లి ఈ కేవైసీ కోసం ఆధార్ అప్డేట్ వెళితే ఈరోజు కుదరదు టోకెన్ తీసుకొని రేపు రండి అని సచివాలయ సిబ్బంది అంటున్నారని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో మండుటెండలో మండలంలోని పలు గ్రామాల ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతుంటే పట్టపగలు చుక్కలు కనిపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# టెన్త్ ఉత్తీర్ణత శాతం తగ్గిన మరికొన్ని పాఠశాలలపై దృష్టి సారించనున్న విద్యాశాఖ అధికారులు??

**ఒకే సబ్జెక్టుల్లో అధిక శాతం మంది విద్యార్థులు ఫెయిల్ కావటానికి గల కారణాలపై విశ్లేషణ చేస్తున్న అధికారులు**

**లోపం ఉపాధ్యాయులదా? విద్యార్థులదా? -ఉపాధ్యాయుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విద్యాశాఖ అధికారులు.**

**సప్లిమెంటరీ పరీక్షల్లో కూడా అవే ఫలితాలు పునరావృతమైతే క్రమశిక్షణ చర్యల తప్పవంటున్న అధికారులు?**

**ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం విద్యార్థులు ఫెయిల్ కావటానికి కారణాలపై విశ్లేషణ ముమ్మరం చేసిన అధికారులు.**

**కొమరోలు పెన్ పవర్ మే 1.**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం తగ్గిన మరికొన్ని పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టిసారించినట్లుగా సమాచారం. జిల్లావ్యాప్తంగా చేపట్టిన విశ్లేషణలో భాగంగా కొమరోలు మండలం పై అధికారులు దృష్టి సారించారు. కొమరోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రైవేటు పాఠశాలల్లోనే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉన్నది. మండల టాపర్లుగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులే నిలిచారు. కొమరోలు మండలంలో ప్రభుత్వ పాఠశాలలుగా కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు, అల్లినగరంలోని ఎంవీఎస్ జిల్లా పరిషత్ హై స్కూల్, రాజుపాలెంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ,తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్, రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పనిచేస్తున్నాయి .ప్రైవేటు పాఠశాలలుగా ఎస్బిఎన్ఆర్ఎం హై స్కూల్ ,సర్వైట్ హై స్కూల్ ,నరేష్ రెడ్డి హై స్కూల్ తాటిచెర్ల మోటు లో బాల యేసు హై స్కూల్ , ఏబీఎం హై స్కూల్లో కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాశారు .అయితే గత నెలలో వెళ్ళడైన పరీక్షల ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు దాదాపుగా చతికిల పడగా, ప్రైవేట్ పాఠశాలలు తమ సత్తా చాటి అత్యధిక పర్సంటేజ్ సాధించి మండల స్థాయిలో గుర్తింపు పొందాయి. ప్రభుత్వ పాఠశాలలో తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ 73% ఉత్తీర్ణత శాతం లభించగా ,రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి 63% ఉత్తీర్ణత లభించింది. ఇక మిగిలిన ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోయి దాదాపుగా చతికిలబడ్డాయి. ప్రభుత్వ హైస్కూల్ నుంచి 144 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో కేవలం 56 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన 84 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీనితో ఆ పాఠశాలకు 39% ఉత్తీర్ణత లభించింది. అల్లినగరం హైస్కూల్ నుంచి 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో కేవలం పది మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. దీనితో ఆ పాఠశాలకు 33% ఉత్తీర్ణత లభించింది. రాజుపాలెం హై స్కూలు నుంచి 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో కేవలం 12 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు .మిగిలిన 26 మంది ఫెయిలయ్యారు. దీనితో ఆ పాఠశాలకు 32 శాతం ఉత్తీర్ణత లభించింది. రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి 32 మంది బాలికలు పరిశుభ హాజరుకాగా వారిలో 20 మంది ఉత్తీర్ణులయ్యారు దీనితో ఆ పాఠశాలకు 63% ఉత్తీర్ణత లభించింది. తాటిచెర్ల మోటులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 27 మంది ఉత్తీర్ణులయ్యారు .దీనితో ఆ పాఠశాలకు 71% ఉత్తీర్తత లభించింది .ప్రైవేటు పాఠశాలల్లో సర్వైట్ హైస్కూల్ కు 97% ఎస్ బి ఎన్ ఆర్ ఎం హైస్కూల్ కు 84% నరేష్ రెడ్డి హైస్కూల్ కు 93% ఉత్తీర్ణత లభించింది . ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోవడంతో దీనితో మండలంలోని ప్రజలకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లుతున్నది .దీనితో జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి సామ్యూల్ జాన్ ఉత్తీర్ణత శాతం తగ్గిన ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తున్నది..గతానికి భిన్నంగా ఈ ఏడాది పరీక్షా ఫలితాల ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోవటానికి గల కారణాలపై వారు విశ్లేషణ చేస్తున్నట్లుగా సమాచారం. ఇప్పటికే కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు చెందిన ఉపాధ్యాయులందరినీ ఒంగోలుకు పిలిపించి టెన్త్ పరీక్ష ఫలితాలు ఉత్తీర్ శాతం తగ్గడానికి గల కారణాలను వివరిస్తూ వారితో సబ్జెక్టుల వారిగా సంజాయిషీ తీసుకున్నట్లుగా సమాచారం. అదేవిధంగా అల్లినగరం, రాజుపాలెం హైస్కూల్ల పై కూడా దృష్టి సారించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి నుంచి సంజాయిషీ కోరనున్నట్లుగా తెలిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ ఉత్తీర్ణత శాతం తగ్గటానికి గల కారణాలను వారు తీవ్రంగా పరిగణిస్తూ ,అందుకు ఉపాధ్యాయుల తప్పిదమా? లేక విద్యార్థుల తప్పిదమా? అనే కోణంలో విశ్లేషిస్తున్నట్లుగా సమాచారం. ప్రైవేటు పాఠశాలలను పోల్చితే ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత, అనుభవం గల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని చెబుతున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోవు విద్యా సంవత్సరంలో తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వచ్చి ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల వైపు దృష్టి సాధించే అవకాశాలు కూడా ఉన్నట్లుగా వారు భావిస్తున్నట్లుగా సమాచారం.

ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు ఇప్పటినుంచి జిల్లా డివిజన్ విద్యాశాఖ అధికారులు ఉత్తీర్ణత శాతం తగ్గిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నట్లుగా సమాచారం. సప్లిమెంటరీ పరీక్షల్లో కూడా అలాంటి ఫలితాల పునరావృత్తమైతే ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ అధికారులు వెనుకాడ బోరని పలువురు విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు .ఇప్పటికే సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టుల వారిగా టైం టేబుల్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులతో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాట్లు చేశారు.

# ఉత్తర క్రియల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



**సీతారాంపురం పెన్ పవర్-మే 1**

సీతారామపురం మండలంలోని ఓగూరు వాండ్ల పల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకుడు యారవ మోహన్ రెడ్డి తల్లి యారవ వెంకటసుబ్బమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. అయితే ఆమె ఉత్తరక్రియలు గురువారం సీతారామపురంలోని ఓగూరు వాండ్ల పల్లి గ్రామంలో జరిగాయి. ఈ ఉత్తర క్రియల కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. అనంతరం యారవ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు. పసుపులేటి వికాస్ బాబు. గాజులపల్లి చంద్రారెడ్డి. పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# ఎన్ సి సి కేడేట్లు దేశ సేవలో తరించాలి





**వెంకటాచలం, (పెన్ పవర్) మే 1**

10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గౌదంగవే సారథ్యంలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం సరస్వతి నగర్ లోని అక్షర విద్యాలయ నందు నిర్వహింపబడుతున్నది. ఈ క్యాంపులో గురువారం రోజు శారీరక వ్యాయామం, నౌక నమూనా నిర్మాణం,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, గన్ ఫైరింగ్, డ్రిల్,బేసిక్ డ్రిల్, ఆరోగ్యం పరిశుభ్రత, పెరేడ్ ట్రైనింగ్, నేవల్ కమ్యూనికేషన్, నేవల్ ఓరియంటేషన్, ప్రకృతి వైపరీత్యాలు తదితర విషయాలపై శిక్షణ,వ్యక్తిత్వ వికాసం అంశంపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేసి కేడేట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ గణేష్ గౌదం గవే మాట్లాడుతూ..... ఎన్ సి సి కేడేట్లు బాల్యం నుంచే మంచి ఆరోగ్యపు అలవాట్లు,సజ్జన సాంగత్యం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ, కష్టించే తత్వం, జాతీయ భావం, దేశభక్తి, సేవాభావం సామాజిక దృక్పధం అలవరచు కొనేలా వారిని దేశ ఉత్తమ పౌరులుగా ఎదిగేలా కేడేట్లకు ఈ క్యాంపులో తగు శిక్షణనిచ్చి దేశ సేవలో తరించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. అనంతరం నిర్వహించిన ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కేడేట్లు అత్యంత ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి, థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఆఫీస్ సిబ్బంది సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, సీనియర్ అసిస్టెంట్లు షెహనాజ్ బేగం, కల్పన,జూనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరానికి మొత్తం 573 మంది ఎన్సిసి క్యాడెట్లు హాజరై శిక్షణ పొందుతున్నారు.

# వి ఎస్ యు లో ఉత్సాహభరితంగా సాగిన సాఫ్ట్ బాల్ టోర్నమెంట్





**వెంకటాచలం, (పెన్ పవర్) మే 01**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మహిళల విభాగ టోర్నమెంట్లో రెండవ రోజు నాక్ అవుట్ దశలో 19 జట్లు పోటీ పడ్డాయి. క్రీడల వేడుకల్లో సాయంత్రం నిర్వహించిన క్యాంప్ ఫైర్ ఉత్సాహభరితంగా సాగింది. దక్షిణ, ఉత్తర భారతదేశానికి చెందిన క్రీడాకారిణులు కలిసిమెలిసి ఎంతో స్నేహపూర్వంగా వివిధ సాంస్కృతిక గీతాలకు, సినీ గీతాలకు ఆహ్లాదకరంగా నృత్యం చేసారు. ఈ సందర్భంగా ఈ క్యాంప్ ఫైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ..... క్రీడలు మానసిక ఉల్లాసానికి మార్గమని, ఈ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఇది ఒక గుర్తుంచుకునే అనుభవంగా మిగులుతుందన్నారు. క్రీడల్లో పోటీతోపాటు స్నేహభావం, శాంతి, ఆనందం పెంపొందాలనే ఉద్దేశంతో క్యాంప్‌ఫైర్‌ను నిర్వహిస్తు న్నామని అన్నారు. విజ్ఞానంతో పాటు వినోదానికి కూడా స్థానం ఉండే విధంగా విశ్వవిద్యాలయం ఎప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వివిధ యూనివర్సిటీల క్రీడాకారులు, కోచ్ లు, రిఫరీలు, వర్సిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


# ఉత్తర క్రియల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



**సీతారాంపురం పెన్ పవర్-మే 1**

సీతారామపురం మండలంలోని ఓగూరు. వాండ్ల పల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకుడు యారవ మోహన్ రెడ్డి తల్లి యారవ వెంకటసుబ్బమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. అయితే ఆమె ఉత్తరక్రియలు గురువారం సీతారామపురంలోని ఓగూరు వాండ్ల పల్లి గ్రామంలో జరిగాయి. ఈ ఉత్తర క్రియల కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. అనంతరం యారవ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు. పసుపులేటి వికాస్ బాబు. గాజులపల్లి చంద్రారెడ్డి. పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి చేయాలి

**– జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి. కష్ణబాబు**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

ప్రజల ఆకాంక్షలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడంపై అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి. కష్ణబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరు, వాటి పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఆయా శాఖల వారీగా సాధించిన పురోగతిని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాజిక పెన్షన్ లు - వికలాంగ పెన్షన్ ల వెరిఫికేషన్స్మ దీపం 2: సోలార్ విద్యుత్: రక్షిత మంచినీటి సరఫరా వేసవిలో ఎదురయ్యే సవాళ్లు- పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు: అమల్స్మ మీ కోసం అర్జీలు రీ ఓపెన్ కేసుల: ఆడిట్స్మ రిసర్వే-పైలెట్, ఫేజ్- 2 పురోగతి: హౌసింగ్: ఉపాధి హామీ పదకాల పై ఈ సమావేశంలో ప్రధానంగా ఆయన చర్చించారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయడంతో పాటు నీటి నాణ్యత కూడా ముఖ్యమని చెప్పారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి ఆర్థికంగా స్థిరపడిన వారి వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకుంటే మార్గదర్శకులుగా గుర్తించి బంగారు కుటుంబాలకు అండగా ఉండేలా చూడవచ్చని సూచించారు. ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పల్లె పండుగ పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. జిల్లా జిడిపి 15 శాతం ఉండేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్ లో కలెక్టరు చెప్పినందున ఆ దిశగా అన్ని శాఖలు దృష్టి సారించాలని కృష్ణ బాబు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి, ర్యాంకుల విషయంలో జిల్లాలు పోటీ పడాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని, ప్రకాశం జిల్లాను మెరుగైన స్థానం లో నిలపాల్సిన బాధ్యత అన్ని శాఖలపైనా ఉందన్నారు. ఈ దిశగా బలం, బలహీనతలను గుర్తెరిగి లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రకాశం జిల్లా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశం లో డిఆర్ఓ బి.చిన ఓటులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్,సిపిఓ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**సీతారామపురం పెన్ పవర్-మే 1**

సీతారాంపురం మండల పరిధిలోని 14 పంచాయతీల లోని ప్రతి గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి పింఛన్దారులకు నగదు అందజేశారు. సీతారామపురం పంచాయతీ పరిధిలోని పడమటి వీధిలో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి తో కలిసి వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడుగు రమేష్ మాట్లాడుతూ వృద్ధులకు తమ జీవితంలో ఆసరాగా ఉండే విధంగా రెండు వేల రూపాయల పింఛన్ ని నాలుగువేల రూపాయలకు పెంచి ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు.

# రెవెన్యూలో పదోన్నతుల రగడ




**– జూనియర్ డిటీ లకు తహసీల్దారుగా పదోన్నతులు**

**– సీనియర్ డిటిలకు పదోన్నతి ఎండమావేనా!!**




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన విభాగంలో జరుగుతున్న లోపాలేంటో తెలియదు గాని సీనియర్లకు జూనియర్లకు మధ్య అగాథం ఏర్పడిందని వినవస్తుంది. పరిపాలన అధికారుల పనితీరు కూడా ఈ ఆరోపణలకు, విమర్శలకు తావిస్తుంది. పదోన్నతుల విషయంలో పరిపాలన విభాగం అధికారులు దస్త్రాలను పరిశీలించి ఉన్నత స్థాయి అధికారులకు సరైన నివేదికలు పంపించాల్సి ఉంది. అయితే వాటిని మరచి సిఫార్సు లేఖల తో జూనియర్ డీటీల కు తహసీల్దారు లుగా అదనపు బాధ్యతలు కల్పిస్తూ ఎఫ్ఏసీ తహసీల్దారుగా నియమిస్తుండమే రెవెన్యూలో రగడకు కారణంగా తెలుస్తుంది. సీనియారిటీ జాబితా ప్రకారం ఖాళీలలో ముందు అడాక్ ప్రమోషన్ కల్పిస్తూ పరిపాలన కొనసాగించాలి కానీ అందుకు భిన్నంగా అనేక మండలాల్లో జూనియర్ డిటీ లను తహసిల్దారులుగా కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు కనిగిరి, రాచర్ల తదితర మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ డిప్యూటీ తహసీల్దార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియారిటీ జాబితా ఫైలు సంబంధిత విభాగంలో మాయమైందా లేక ఉన్నతాధికారుల మెప్పుకోసం జూనియర్లకు పదోన్నతులు కల్పిస్తున్నారా అన్న సందేహాలు సీనియర్ రెవిన్యూ ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. తహశీల్దార్ ల పదోన్నతుల విషయంలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ డీటీలకు ప్రమోషన్ డిటీ లకు 70శాతం : 30శాతం నిష్పత్తిలో ప్రమోషన్స్ ఇవ్వవలసి ఉంది. ఆ రూలు ఏమైందని ఉద్యోగులలో చర్చ కొనసాగుతుంది. సహజంగా పదోన్నతులు పొందే వారి జాబితా పరిపాలన విభాగం పరిశీలిస్తూ ఎవరికి ఏ సమయంలో సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలో వారికి మాత్రమే అవగాహన ఉంటుంది కానీ సంబంధిత సెక్షన్ అధికారులు జాబితాను విస్మరించి జూనియర్ డిప్యూటీ తహసీల్దారులకు పదోన్నతులు ఇచ్చి పోస్టింగ్ ఉత్తర్వులు కల్పించడంలో ఆంతర్యం ఏమిటని అరత కలిగిన డిటీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతులు ఇచ్చే సమయంలో జిల్లా అధికార యంత్రాంగం సీనియారిటీ జాబితాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ జిల్లా అధికారులకు సరియైన సమాచారం లేక ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని రెవెన్యూ ఉద్యోగులలో తీవ్ర చర్చ తోపాటు వారిలో ఆందోళన కొనసాగుతుంది. ఒక సీనియర్ డిప్యూటీ తహసిల్దారు అదేపనిగా పరిపాలన విభాగ అధికారిని ఈ విషయమై అడగగా చూస్తాములే అని సమాధానం ఇవ్వడం అనేది ఒక్కింత ఆశ్చర్యానికి కలిగించిందని వాపోయారు. ఈ పదోన్నతుల విషయమై జూనియర్లకు సీనియర్లకు మధ్య వచ్చే విభేదాలను దృష్టిలో పెట్టుకొని రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయి సమస్యను చర్చించకపోవడం అనేది కూడా ఉద్యోగంలో విమర్శ ఉంది. కేవలం 11 మాసములు సర్వీసు ఉన్న సీనియర్ డిప్యూటీ తహసీల్దార్ కు పదోన్నతి కల్పించడంలో కూడా యూనియన్ నేతలతో పాటుగా అధికారులు కూడా విస్మరించినట్టు తెలుస్తుంది. వెంటనే జాబితాను జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించి అర్హులకు పదోన్నతులు ఇచ్చేందుకు చొరవ తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగులు, సంఘ నాయకులు కోరుతున్నారు.